APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# 41 మంది పై విద్యుత్ చౌర్యం కేసులు

# రూ. 8.37 లక్షల అపరాధ రుసుం విధింపు

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్

విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిని నిరోధించడానికి సంస్థ పరిధిలోని నాలుగు ఆపరేషన్ సర్కిళ్ళలో ప్రత్యేక తనికిలు నిర్వహించి 41 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదుచేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ తెలిపారు. 41 మందికి విద్యుత్ చౌర్యానికి పాల్పడినందుకు రూ. 8,37,140 అపరాధ రుసుం విధించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈమేరకు బుధవారం విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలచేశారు. శ్రీకాకుళం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో 6 మందిపైన, విశాఖపట్నంలో 6 మందిపైనా, రాజమండ్రిలో 20 మందిపైనా, ఏలూరులో 9 మందిపైనా కేసులు నమోదుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై దాడులను ఉధృతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంస్థ విద్యుత్ చౌర్య నిరోధక విభాగం అధికారులు జరిపిన దాడుల్లో పలువురు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పట్టు బడ్డారని వారిపై కేసులు నమోదుచేయడం జరిగిందని ఆ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ చౌర్యంతో సంస్థకు నష్టాలు వస్తాయని విద్యుత్ చౌర్యం నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అపరాధ రుసుం చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను నిలుపుదలచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam,Vizianagaram.Srikakulam,Eluru,RJY.

PNo: CCW/APEPDCL/Issued on Date:18-08-10